www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

సంపుటి - 2    సంచిక -233    మంగళవారం 5 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్    పేజిలు -6    వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

# ధాన్యం కొనుగోళ్ళు సాఫీగా జరగాలి

## అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్



హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి: రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్ను ప్రత్యేక అధికారిగా నియమించింది. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు కృష్ణ ఆదిత్యకు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా జిల్లాలకు ఆర్వీ కర్ణన్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేటకు అనితా రామచంద్రన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు డా. ఏ.శరత్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలకు డి.దివ్య, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ మరియు నాగర్కర్నూల్ జిల్లాలకు రవి, వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు టి.వినయ కృష్ణ రెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు హరిచందన దాసరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కె.సురేంద్ర మోహన్ నియమితులయ్యారు.

## ప్రజలపై భారం పడకుండా

# ఆదాయం పెంపు

## డిప్యూటి సిఎం మల్లు భట్టి ఆదేశం



హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి: ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. జాయింట్ వెంచర్స్‌లో విలువైన ఆస్తులు ఉన్నాయి.. ప్రైవేట్ వ్యక్తులు కోర్టుకు వెళ్లి వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. ఈ అంశంపై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మిగతా 2లో...

# బీసీ రిజర్వేషన్ల కోసం డెడికేటెడ్ కమిషన్


**కమిటీ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ వెంకటేశ్వరరావు నియామకం**

**ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**

**రిజర్వేషన్లపై నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఉత్తర్వుల్లో ఆదేశాలు**

హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి: తెలంగాణలో కులగణన నేపథ్యంలో ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ వెంకటేశ్వరరావును నియమించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. చైర్మన్‌ను నియమించిన ప్రభుత్వం...

మిగతాది 2లో...



# చదువును నిర్లక్ష్యం చేయవద్దు...

## గంజాయి, డ్రగ్స్ వంటివి పెను ప్రమాదం: సీఎం రేవంత్ రెడ్డి

**గత పదేళ్లలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్న ముఖ్యమంత్రి**

**త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్న సీఎం**

**రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలతో ఉద్రేకానికి లోను కావొద్దని హితవు**



హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి: విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయవద్దని... గంజాయి, డ్రగ్స్ వంటివి పెను ప్రమాదకరమని గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు విద్యార్థులతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత పదేళ్లలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజాప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులను తీసుకువస్తుందని వెల్లడించారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు.

మిగతాది 2లో...




# యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

**అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**




# సర్పంచ్‌ల బకాయిలను మార్చిలోగా చెల్లిస్తాం

**ఆనాడు సర్పంచ్‌లను మోసి చేసి..**

**నేడు వారితో కలసి ధర్నాలు చేయడమా**

**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం**

**కేంద్రమంత్రులు చేసిందేమీ లేదని విమర్శలు**







# హామీల అమలెప్పుడో రాహుల్ చెప్పాలి

**తెలంగాణలో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్‌రుణమాఫీపై హైకోర్టు సిటింగ్ జడ్జితో నివేదిక ఇవ్వాలి**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సర్పంచ్‌ల బకాయిలను మార్చిలోగా చెల్లిస్తాం

**- ఆనాడు సర్పంచ్‌లను మోసి చేసి..నేడు వారితో కలసి ధర్నాలు చేయడమా**

**- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం - కేంద్రమంత్రులు చేసిందేమీ లేదని విమర్శలు**

హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి:

తెలంగాణలో సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన బకాయిలకు తాము భరోసా అని అన్నారు. అయితే బకాయిలు చెల్లించని వారే ఆందోళనకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. సర్పంచ్‌ల బకాయిలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని, రాజకీయ పార్టీల ట్రాప్‌లో పడవద్దన్నారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. సర్పంచులకు మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా భారాస నేతలు సర్పంచ్‌ల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైన వారే.. ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయం అందరికి తెలుసునని చెప్పారు. కాస్త ఓపిక పట్టాలని ఈ సందర్భంగా సర్పంచులకు మంత్రి పొన్నం సూచించారు. వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తామని రైతులకు మంత్రి స్పష్టం చేశారు. సర్పంచుల బకాయిలు చెల్లించేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ



ఇస్తుందన్నారు. పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడకండంటూ తెలంగాణలోని సర్పంచులకు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదలు సంభవించినప్పుడు రూ.10 వేల కోట్ల నష్టం వాటిల్లితే.. కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందని మండిపడ్డారు. ÷ూష్ట్రంలో వరద నష్టంపై నివేదికను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తమ ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. అయితే వరదల వల్ల రూ. 10 వేల కోట్ల నష్టం జరిగితే.. కేంద్రం మాత్రం కేవలం రూ. 4 వందల కోట్లు మాత్రమే సాయం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రం నుంచి మోదీ కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఏం ప్రయోజనాలు చేకూర్చారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి మమ్మల్ని ప్రశ్నించే ముందు గత పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి చేసింది శూన్యమని ఆయన గుర్తు చేశారు. గత దశాబ్ద కాలంలో ఏం చేసిందో చెప్పాలంటూ కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా సవాల్ విసిరారు. అమర వీరుల స్థూపం వద్ద చర్చకు రావాలని వారిద్దరకు పొన్నం ప్రభాకర్ ఈ సందర్బంగా సూచించారు. ఈ కేంద్ర మంత్రులు ఇద్దరిలో తెలంగాణ డీఎన్ఏ ఉంటే ఏమైనా చేసే వారని.. కానీ వారిలో అది లేదంటూ మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు.మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను బిఅర్ఎస్ పార్టీ రెచ్చకొట్టే కార్యక్రమం ముగిశాక.. వారికి న్యాయం చేయడానికి తాము వెళతామన్నారు.

# బరి తెగించిన కాంగ్రెస్

## :బండి సంజయ్



హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి:

తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లైందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని నిప్పులు చెరిగారు. ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయిందని, ఆ పార్టీ క్యాడర్ పోయిందని, లీడర్లు గోడలు దూకుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 2028లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ఆలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. సోమవారం యూఎస్‌లోని "ఒవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ" ఎన్నారైలతో జరిగిన ఆన్‌లైన్ మీట్లో కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బరితెగించి పాలన చేస్తోంది. అస్తవ్యస్త పాలనను కొనసాగిస్తోంది. శాంతిభద్రతలు అదుపులో లేకుండా పోతున్నాయని, ఆలయాలను ధ్వంసం చేస్తున్నా, హిందూ ధర్మంపై దాడులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పొలిటిక్స్ చేస్తోందని, ఒక సమస్య వస్తే దానిని పరిష్కరించకుండా మరో సమస్యను సృష్టించి కాంగ్రెస్ డ్రామాలాడుతోందని ఆరోపించారు. హైడ్రా, మూసీ పునరుజ్జీవం, కుల గణన పేరుతో మీడియాలో ప్రచారం చేసుకుంటూ 6 గ్యారంటీలను దాటవేస్తోందన్నారు. సీఎం హామీ ఇస్తే వెంటనే అమలు చేయాల్సింది పోయి అందుకు భిన్నంగా సీఎం ఇస్తున్న హామీలకు, చెబుతున్న మాటలకు విలువ లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ కుటుంబ, నియంత, అవినీతి పాలనతో విసిగిపోయి మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయిందని విమర్శించారు. రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో అత్యంత తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. జాతీయవాద వ్యతిరేక భావజాలమున్న వాళ్లను, నక్సలైట్ సానుభూతి పరులతో విద్యా కమిషన్ ఏర్పాటు చేశారని, వీరంతా మన దేశ చరిత్రను, వివేకానందస్వామి, శివాజీ, వీరసావర్కర్ చరిత్రను కనుమరుగు చేయాలనుకునే వాళ్లేనన్నారు. కమ్యూనిజం, నక్సలిజంకు సానుకూలంగా ఉన్నవాళ్లేనని, అలాంటి వాళ్లతో విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయడంవల్ల ప్రజలకు ఏ సంకేతాలు పంపుతున్నారో అర్థం చేసుకోవాలని కోరారు.

ఆలయాల్లో సోషల్ మీడియా కమిటీలను నియమించాలని పీసీసీ అధ్యక్షుడు ప్రభుత్వానికి లేఖ రాశారంటే హిందూ ధర్మంపై ఏ విధమైన దాడి జరుగుతుందో, పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయిందని, ఆ పార్టీ అధినేత కేసీఆర్ జనంలోకి వచ్చి ముఖం చూపించలేక ఫాంహౌజ్ కే పరిమితమయ్యారని చెప్పారు. బీఆర్ఎస్ కు క్యాడర్ లేకుండా పోయిందని, లీడర్లున్నా వాళ్లంతా ఎప్పుడు ఏ పార్టీలోకి పోదామా? అని గోడమీద పిల్లిలా ఎదురు చూస్తున్నారన్నారు. క్యాడర్, లీడర్ తోపాటు ప్రజా సమస్యలపై కొట్లాడే దమ్మున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని, ఎన్ని కేసులు ఎదురైనా తెగించి కొట్లాడి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలనే కసితో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పోరాటాలకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై ఆగడాలపై బీజేపీ కొట్లాడుతుంటే, దేశాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రగతి పథంలోకి తీసుకెళుతుంటే ఓర్వలేకపోతున్నరన్నారు.దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని కుట్ర చేస్తున్నాయని, ఎవరెన్ని కుట్రలు చేసినా 2028లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రభుత్వ ఏర్పాటు చేయడం తథ్యం అని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే దేవాలయాలను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ ప్రమేయం లేకుండా ఆలయాలను తీర్చిదిద్దుతామని, ఆదాయం కోసం కాకుండా హిందూ ధర్మం, ధార్మికత, భక్తి భావం పెంపొందేలా ఆలయాల్లో సేవలందిస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. విదేశాల్లో స్థిరపడ్డ ఎన్నారైలంతా భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని, తద్వారా భారతదేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఎన్నారై తన వంతుగా కనీసం ఐదు విదేశీ కుటుంబాలను భారత్‌లో పర్యటించేలా చేయాలని కోరారు. తద్వారా భారతీయ పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతోపాటు భారతీయ సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

# హామీల అమలెప్పుడో రాహుల్ చెప్పాలి

**తెలంగాణలో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్‌రుణమాఫీపై**
**హైకోర్టు సిటింగ్ జడ్జితో నివేదిక ఇవ్వాలి : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి:

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిందని, తెలంగాణకు వస్తున్న ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ వాటిని ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

సోమవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చాక చేస్తున్న అమలుకు పొంతన ఉండటం లేదు. తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలో హామీలు, సంక్షేమ కార్యక్రమాల అమల్లో ఘోర వైఫల్యం చెందింది. మల్లికార్జున ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక వంటి కాంగ్రెస్ నాయకులు డిక్లరేషన్లు, గ్యారంటీల పేరుతో అనేక హామీలు ఇచ్చారు.

మరి అమలులో అవి ఎక్కడికి పోయాయి? తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావొస్తోంది. రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. రుణమాఫీ విషయంలో వారిని మోసం చేసింది.రూ.33,245 కోట్లకు



బదులుగా రూ.17,869 కోట్లు మాత్రమే మాఫీ అయ్యాయి. కానీ మొత్తం చేశామంటూ రాహుల్ గాంధీ మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు చెబుతున్నారు. రుణమాఫీపై హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ చేయించి నివేదిక ఇవ్వాలి. 17 పంటలకు కనీస మద్దతు ధరతోపాటు బోనస్ ఇస్తామని ప్రకటించినా ఏ ఒక్కటీ ఇవ్వలేదు.

పంటలను కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతోంది' అంటూ దుయ్యబట్టారు. భారాసతో భాజపా కుమ్మక్కయిందంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను కిషన్‌రెడ్డి తిప్పికొట్టారు. 'భారాస సహా ఏ పార్టీతోనూ కుమ్మక్కు కావాల్సిన భాజపాకు అవసరం లేదు. కాంగ్రెస్, భారాసల మూలాలు ఒక్కటే.

మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణను పదేళ్ల పాలనలో భారాస నిలువునా ముంచి రూ.7 లక్షల కోట్ల అప్పును మిగిల్చింది. అదే పంథాలో కాంగ్రెస్ కూడా ఏడాది తిరగకుండానే రూ.లక్ష కోట్ల అప్పు చేసింది. తెలంగాణలో కేవలం అప్పులను మొబిలైజేషన్ చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది' అని కిషన్‌రెడ్డి విమర్శించారు. సీసీఐ కేంద్రాల్లో పత్తిని ఎందుకు కొనడం లేదన్న ప్రశ్నకు బదులిస్తూ.. కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం డెడికేటెడ్ కమిషన్

(మొదటి పేజి తరువాయి)

రిజర్వేషన్లపై నెల రోజుల్లోగా నివేదిక అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.ఎల్లుండి నుంచి తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల ప్రాతిపదికన సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా... న్యాయపరమైన చిక్కులు లేకుండా కోర్టు తీర్పులను అనుసరించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో ఇటీవల హైకోర్టు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం సమీక్షించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

# చదువును నిర్లక్ష్యం చేయవద్దు...

(మొదటి పేజి తరువాయి)

త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. చదువుకు దూరంగా ఉంటున్న విద్యార్థులను యువజన సంఘాలు పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. స్కూల్స్, కాలేజీల్లో డ్రాపవుట్స్ సంఖ్య తగ్గాలన్నారు. యువత దీనిని బాధ్యతగా తీసుకోవాలన్నారు.

గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాల బారిన పడవద్దని విద్యార్థులకు, యువతకు ఆయన సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి తప్ప... కొన్ని రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలతో ఉద్రేకానికి లోను కావొద్దన్నారు.

విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక స్పృహ కూడా అవసరమన్నారు. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారని... అయితే దానికి తోడు సామాజిక స్పృహ ఉంటే సేవ చేసి హీరోలుగా మారుతారన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

# ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంపు

(మొదటి పేజి తరువాయి)

స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్, హౌసింగ్, లా సెక్రెటరీలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ సమావేశమై వారంలోగా సమస్యకు పరిష్కారం అయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఎ÷-లాట్ల స్థితిగతులను సబ్ కమిటీ సమీక్షించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 5 ఎకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియల్ పార్కు నిర్మించాలని పరిశ్రమల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి: ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల పక్రియ మొదలవుతుందని చెప్పారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాభై వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో 63 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వివిధ దశల్లో నిలిచి పోయాయని.. వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

# డిసెంబర్ 19 నుంచి 29 వరకు పుస్తక ప్రదర్శన

హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి: హైదరాబాద్ నగరంలో 37వ పుస్తక ప్రదర్శన తేదీలను నిర్వాహకులు ఖరారు చేశారు. డిసెంబర్ 19 నుంచి 29 వరకు ప్రదర్శన నిర్వహించనున్నట్లు పుస్తక ప్రదర్శన సొసైటీ వెల్లడించింది. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ సి కోదండరాం, పుస్తక ప్రదర్శన సలహాదారు ఆచార్య రమా మెల్కోటె, సీనియర్ జర్నలిస్ట్ కె. రామచంద్రమూర్తి తదితర పలువురు ప్రముఖులు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన లోగోని ఆవిష్కరించారు. ప్రదర్శనలో మొత్తం 300 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు.


# యువతిపై ప్రమోన్మాది దాడి
## గాయాలతో యువతి ఆస్పత్రికి తరలింపు

మెదక్, నవంబర్ 4(ప్రజావినికిడి: ప్రేమించడం లేదని యువతిపై ఓ ప్రమోన్మాది కత్తితో దాడికి దిగాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద జరిగింది. యువతిపై ప్రేమోన్మాది ఇక్కడే దాడి చేశాడు. ఈ ఘటనలో ఆమె చేతికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం యువతిని హైదరాబాద్‌కు తరలించారు. ఆమె ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాసేందుకు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. దాడి చేసిన వ్యక్తి బెంగళూరుకు చెందిన యువకుడు చేతన్ అలియాస్ కిరణ్ అని పోలీసులు తెలిపారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసులు సంఘటనా స్థలిని పరిశీలించి వివరాలు సేకరించారు. దుండగుడి కోసం గాలిస్తున్నారు.

# నేడు నగరానికి వస్తున్న రాహుల్

**400 మంది ప్రతినిధులతో ఇంటరాక్షన్**

**కులగణనపై చర్చించే ఛాన్స్**



హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి:

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హైదరాబాద్ రానున్నారు. బోయిన్ పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో మేధావులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. దాదాపు 400 మంది వివిధ వర్గాల వారితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో కులగణన ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో వివిధ వర్గాలతో ఇంటరాక్ట్ అయ్యేందుకు రాహుల్ వస్తున్నారు. కులగణన వాస్తవ పరిస్థితులపై మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలతో భేటీ అవుతారు. ట్రాన్స్ జెండర్లు, మహిళలతోనూ ముచ్చటిస్తారు. కులగణన ఎలా చేయాలనే అంశాలపై వారితో చర్చిస్తారు. సాయంత్రం 4.45 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు బోయిన్ పల్లి బయల్దేరుతారు. 5.20 గంటలకు అక్కడికి చేరుకొని 5.30 గంటల నుంచి 6.30 వరకు ఫ్లైంలో అమలు చేయనున్న కుల గణనపై వివిధ వర్గాల, వివిధ రంగాల వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. 7.10 లకు బేగంపేటకు చేరుకొని ఢిల్లీ బయల్దేరి వెళ్తారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 5 నవంబర్ 2024

# బ్లైండ్ చాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ..

ప్రజావినికిడి,(అంబర్ పేట్):



ఇన్ క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ సంస్థ సౌజన్యంతో డెవలప్మెంట్ అసోసియేషన్ ఆఫ్ బ్లైండ్ తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్ క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ బ్లైండ్ చాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్ 2024 కార్యక్రమాన్ని రాష్ట్ర డీజీపీ జితేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అంధుల క్రికెట్ టోర్నమెంట్ కు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం పోలీసు డిపార్ట్మెంట్ తరపున అన్ని రకాల ప్రోత్సాహంఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అనంతరం ట్రోఫీలను ఆవిష్కరణ చేసి,క్రికెట్ క్రీడాకారులతో కరచాలనం చేశారు. టాస్ ఎగురవేసి మ్యాచ్ ను ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి సందడి చేశారు.నవంబర్ 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఆటలు జరగనున్నాయి.కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు, తెలంగాణ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ టీడీసీఏ ఫౌండర్ ప్రెసిడెంట్,మాజీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అల్లీపురం వేంకటేశ్వర రెడ్డి, ఇన్ క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ సీ.ఓ.ఓ యం.డి ప్రవీణ్ కుమార్ నెడుంగడి, ఇన్ క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ సంస్థ డైరెక్టర్ సరిడేన రాహుల్ రావు,రాష్ట్ర ప్రభుత్వం అందత్వ శాఖ,డిసెబిలిటీస్, సీనియర్ సిటిజన్ తెలంగాణ ప్రభుత్వ డిపార్టుమెంటు డైరక్టర్ అండ్ కమిషనర్ బి.శైలజ,డీఏబీ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆఫ్ ద బ్లైండ్,తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం,సీనియర్ క్రికెట్ క్రీడాకారులు సురేందర్ రెడ్డి,హెలెన్ కెల్లర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రీహబిలిటేషన్ డిసేబుల్డ్ చిల్డ్రన్ ఛైర్మన్ ఉమర్ ఖాన్, ఖమ్మం టీడీఎస్ఏ సభ్యులు మతీన్, సాట్స్ క్రికెట్ కోచ్ రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడామేస్త్రి నగర్- బిలో9 కరెంటు కోతలను నివారించండి : ఏఈ చైతన్యకు వినతిపత్రం..

ప్రజా వినికిడి,(కుత్బుల్లాపూర్):



గాజులరామారం డివిజన్ రోడా మేస్త్రి నగర్ బి లో లోవోల్టేజ్ వేల పాలలేని కరెంటు కోతల ను నివారించాలని సిపిఎం పార్టీ గాజులరామారం డివిజన్ ఆధ్వర్యంలో ఏఈ చైతన్య కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పార్టీ శాఖ కార్యదర్శి ఎండి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, గాజులరామారం డివిజన్ రోడా మేస్త్రి బిలో చాలా రోజుల నుండి లో వోల్టేజ్ తోటి ఫ్యాన్లు ఇంట్లో ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులు పాడవుతున్నాయని వేలాపాలలేని కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్య గురించి సంబంధిత అధికారులకు ఫోన్ల ద్వారా సమాచారం ఈ పట్టించుకోవడంలేదని ఉచిత కరెంటు మీటర్ రీడింగ్ జీలో అవత అవకతవకలు జరుగుతున్నాయని మీటర్ రీడింగ్ లో సమయపాలన పాటించకుండా ఏ టైం కంటే ఆ టైంకి సాయంత్రం ఏడు తర్వాత కూడా వస్తున్నారని రీడింగ్ విషయంలో కూడా సమయపాలన పాటించాలని అన్నారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్తీ ప్రజలతో సంతకాల సేకరణ చేసి,ఉషా ముల్లపూడి పక్కన ఉన్న కరెంట్ ఆఫీస్ దగ్గర ఏ ఈ చైతన్య కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సమస్యను పరిష్కరించకపోతే రాను88న్న కాలంలో బస్తీ ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరిఫ్ బాబా,ముక్తార్,నజీం షరీఫ్,షోయబ్,ఆసిఫ్, సాబీర్,పాషా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బిసి ఎమ్మెల్యేలు, నేతలు..

## కుల గణన నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సహచర ఎమ్మెల్యేలు,బీసీ నేతలు..





ప్రజావినికిడి,(షాద్ నగర్):

కాంగ్రెస్ పార్టీ శాసన సభ ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకునే క్రమంలో భాగంగా ఈ నెల ఆరవ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన చేపట్టేందుకు సిద్ధమైన నేపథ్యంలో ఎమ్మెల్యేలు,బీసీ నేత ఆర్ కృష్ణయ్య రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు ని కలిసి ధన్యవాదాలు తెలిపారు.కుల గణనతో వెనుకబడిన తరగతుల వారి కోసం ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలు కలుగుతుందని నేతలు పేర్కొన్నారు.ఎన్నో ప్రభుత్వాలు మారిన కానీ వెనుకబడిన తరగతుల వారి జీవన ప్రమాణాల్లో మార్పు మాత్రం రాలేదని తెలిపారు.గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ తెలంగాణ లో కుల గణన చేసి వెనుక బడిన తరగతుల వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రేపు బోయినపల్లిలోని గాంధీ ఐడియాజి సెంటర్లో రాహుల్ గాంధీ కుల గణన నేపథ్యంలో మేధావులు,విద్యార్థి సంఘాలు,వివిధ కుల సంఘాలతో సమావేశం అవుతున్న సభను విజయవంతం చేయాలని మంత్రివర్యులు శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్,ప్రకాష్ గౌడ్,దానం నాగేందర్, కాలే యాదయ్య ,బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య,కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ గౌడ్,రాష్ట్ర స్థాయి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత చిన్న వయసు పిల్లల్ని మంచి ప్రాక్టీస్ ద్వారా స్వర్ణ విజేతలుగా నిలబెడుతున్న నేషనల్ కోచ్ డా.కె విజయ్ పాల్ రెడ్డి.

ప్రజావినికిడి,(హైదరాబాద్):




ఇటీవల నగరంలోని మియాపూర్ లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ జిమ్నాస్టిక్స్ కాంపిటీషన్ మీట్ లో అండర్ -10 బాలికల విభాగంలో సీఎఎల్ (9 సంవత్సరాల) సరిత,ఎస్ విట్టల్ రెడ్డి ల కుమార్తె ఇష్టా రెడ్డి పాల్గొని స్వర్ణ పథకాన్ని కైవసం చేసుకున్నారు. ఇష్టారెడ్డి మియాపూర్ లోని రాష్ట్రస్థాయి మీట్ లో పాల్గొన్న భీమ్ విభాగాలలో గోల్డ్ మెడల్,ఫ్లోర్ విభాగంలో సిల్వర్ సాధించారు.గత మూడేళ్లుగా వివిధ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న ఇస్తా రెడ్డి ఇప్పటికే ఫ్లోర్ విభాగంలో ఒక గోల్డ్, మూడు సిల్వర్ మెడల్స్,టేబుల్ వాల్ట్ విభాగంలో ఒక సిల్వర్ మెడల్,టోటల్ భీమ్ మూడు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకుని మొత్తం 8 పథకాలతో చక్కని ప్రాక్టీస్ తో,కోచ్ విజయపాల్ రెడ్డి క్రమశిక్షణతో రాటుదేలి విజేతగా నిలిచారు. తల్లిదండ్రులు సరిత, విట్టల్ రెడ్డి ఈ సందర్భంగా తమ కుమార్తె చిన్న వయసులోనే జిమ్నాస్టిక్స్ లో ఇన్ని బంగారు పతకాల పంట పండించడానికి కారణం చక్కని తర్ఫీదును అందజేసిన జిమ్నాస్టిక్స్ నేషనల్ కోచ్,వి.జే జిమ్నాస్టిక్స్, కోచ్ డా.కె విజయ్ పాల్ రెడ్డి దే అని కోచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చెయాలి..

## ఆటో డ్రైవర్లకు రూ.ఎం 12,000/- లు ఇస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలి..




ప్రజావినికిడి,(సైదాబాద్): నవంబర్ 5 న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అటో జేఏసీ అధ్వర్యంలో జరిగేచలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలని చంప పేట డి మార్ట్ ఆటో స్టాండ్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ చెయడం జరిగింది. ఈ సందర్భంగా ఫేడరేషన్ సౌత్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎల్ కోటయ్య. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లు 5/11న జరుగే మహాధర్నను

జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు గత 10 సంవత్సరాల బి ఆర్ఎస్ ప్రభుత్వం లో అమలుకాని హామీలను మేము నెరవేరుస్తామని

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో విఫలమైంది.ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గరై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలసందర్భంగా,

ఎన్నికలమెనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు అధికారంలోకి రాగానే, సంవత్సరానికి, రూ.12వేలు ఇస్తామని ప్రకటించింది.అదే విధంగా ఆటో మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగినది.అయినా ఇప్పటి వరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా, మహిళలకు,ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం వలన రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లందరికి జీవనోపాధిపై పెద్ద దెబ్బతగిలనది. నష్టపోయిన డ్రైవర్లను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమత్రి,రవాణా శాఖ మాత్యులు పలు సందర్భాలలో చెప్పారు అయినా 10 నెలలు గడుస్తున్నా ఆదుకున్న దాఖలాలు లేవు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతినడం వలన చాలా మంది డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. నష్టపోయిన డ్రైవర్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. నష్టపోయిన డ్రైవర్ల పక్షాన ఆటో సంఘాలు అనేకమైన ధర్నాలు ఆందోళనలు చేశాం. హైదరాబాద్ నగరంలో గత11 సంవత్సరాల నుండి పెరిగిన పెట్రోల్,డీజిల్, ఆయిలు,గ్యాస్, నిత్యావసర ధరలకు అనుగుణంగా ఆటో మీటరు చార్జీలు పెంచవల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది. ఈ మీటరు చార్జీలు పెంచకపోవడం వలన డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో మీటర్ చార్జీలు పెంచాలని జేఏసీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ అధ్వర్యంలో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ సౌత్ కమిటీ నాయకులు దేవయ్య,ఆటో స్టాండ్ కమిటీ నాయకులు శివ,ప్రసాదు,డేవిడ్ రాజు,ప్రకాష్ పంతులు,సుధాకర్ రెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోటి దీపోత్సవానికి పోటెత్తిన భక్తులు..

## కన్నుల పండుగగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి, లక్ష్మి నర్సింహా స్వామి వార్ల కల్యాణాలు

## కార్తీకమాసం సందర్బంగా గాజులరామారంలో ఘనంగా సాగుతున్న కోటి దీపోత్సవం..






ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం కైలాష్ హిల్స్ లో పవిత్రమైన కార్తీకమాసం సందర్బంగా శ్రీ నకులేశ్వరి దేవి సిద్దిపీఠం,నందు పంతులు మిత్ర బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవం వేడుక గత మూడు రోజుల అత్యంత వైభవంఆగం సాగుతుంది.ఈ కోటి దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మూడవరోజు శ్రీ భ్రమరాంబ-మల్లికార్జున స్వామి,శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్ల కళ్యాణం ఆశేష భక్త జనం మధ్యలో వేద పండితుల మంత్రోచ్చరణలతో కన్నుల పండుగగా జరిగింది.ఈ కళ్యాణంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వార్ల కల్యాణలను తిలకించారు. అనంతరం నిత్య కోటి దీపాల వేడుకల కార్యక్రమంలో భక్తులు దీపాలను వెలిగించారు.ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలుభక్తులందరిని ఆకట్టుకున్నాయి.

# నల్గొండ ప్రజలకు మూసీ బాధలు ఇంకెన్నాళ్లు..

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..

ప్రజావినికిడి,(హైదరాబాద్):



మూసీ ప్రక్షాళనపై ప్రజల్లో ప్రతిపక్షాలు సృష్టిస్తున్న గందరగోళానికి తెరదించాల్సిన అవసరం ఉందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట పర్యటనకు వస్తున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పైవ్యాఖ్యలు చేశారు.దశబ్ధాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే కాళ్లు, చేతులు వంకర్లుపోయి, క్యాన్సర్ వంటి జబ్బులతో చచ్చిపోతుంటే ఆనాడు బీఆర్ఎస్ పార్టీ కనీసం పట్టించుకున్న పాపానలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహంవ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే కోట్లమంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచామని,లక్షలాది గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,22 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, సన్నాలకు రూ.500 ల బోనస్ చెల్లిస్తున్నామని, 50 వేలమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన చేశామని, దేశంలో ఎక్కడాలేని విధంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి లక్షల మందిని నైపుణ్యవంతులను చేసేందుకు కృషి చేస్తున్నామని చేసింది ప్రజలకు చెప్పుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

మల్లన్నసాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా అందించేందుకు రూ.210 కోట్ల రూపాయలతో ప్రారంభిస్తున్న పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెలకు మంత్రి సూచించారు.మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు మూసీ బాధితులను రెచ్చగొట్టి రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నాయని పార్టీ క్యాడర్ ను యాక్టివ్ చేసి ఈ తప్పుడు ప్రచారాలను అడ్డుకోవాలని నాయకులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. నల్గొండ, రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లాల్లోని దాదాపు కోటిన్నర మంది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ఉద్దేశించిన మూసీ శుద్ధీకరణను చిన్న చిన్న కారణాలతో అడ్డుకొని ప్రభుత్వాన్ని బదునాం చేయాలని ప్రయత్నించడం క్షమించరానిదని ఆయన ఆగ్రహంవ్యక్తం. జిల్లా ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పోరాడకపోతే దశాబ్దాల మూసీ మురికి ప్రజల్ని మరింత పీడిస్తుందని అదే జరిగితే రాజకీయాల్లో కొనసాగడం దేనికని ఒకింత ఆవేదనవ్యక్తం చేశారు.అన్ని జిల్లాల ప్రజలు గోదావరి, కృష్ణానీళ్లతో వ్యవసాయం చేస్తూ, తాగునీటిని వాడుకుంటుంటే భయంకరమైన రసాయనలు కలిసిన మురికినీళ్లను ఉమ్మడి నల్గొండ ప్రజలు ఎందుకు వాడుకోవాలని ఆయన ప్రశ్నించారు.అయితే,ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై విపక్షాలు చేసే విమర్శలను వెంకన్న తిప్పికొట్టినంతగా మరే నాయకుడు తిప్పికొట్టడంలేదని సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. పార్టీ నేతలపై ప్రతిపక్షపార్టీల నేతలు ప్రెస్ మీట్లలో,సోషల్ మీడియా వేదికగా అడ్డగోలుగా విమర్శిస్తుంటే ఇతర నేతలు మౌనంగా ఉండటం భావ్యం కాదని అందరం కలిసికట్టుగా విపక్షాలను ఎదుర్కోవాలని భువనగిరి ఎంపీ చామల అన్నారు. అంతేకాదు, ప్రభుత్వ నిర్ణయాలను,సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్దామని మరో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, చెప్పారు.ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మదర్ డెయిరీ గుడిపాటి మధుసూదన్రెడ్డితో పాటు ఇతర జిల్లా నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

# నవంబర్ 6న ఛలో తుక్కుగూడ..

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయాలి..

### తుక్కుగూడ కళ్ల శ్రీ గార్డెన్ లో మాదిగల ధర్మ యుద్ధ సదస్సు..

### 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ...

### ఎం.ఎస్.ఎఫ్. ఉమ్మడి రంగారెడ్డి ఇంచార్జ్ బైరపోగు శివకుమార్ మాదిగ..

### ఎం.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్

### శంషాబాద్ మండల్ అధ్యక్షులు పాల మహేష్ మాదిగ..




ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 4,నవంబర్ 6న రంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సదస్సు జయప్రదం చేయాలనీ శివకుమార్ మాదిగ పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ శంషాబాద్ మండల్ కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ఎఫ్ స్టేట్ సెక్రటరీ,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి భైరపోగు శివకుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడనిఅన్నారు.
ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు ఐతదని ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో హామీ ఇచ్చారు.కానీ రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు అని విమర్శించారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం అవుతుందని మాదిగలు ఎంతో సంతోషించారు అన్నారు.రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు . విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది. ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదు...ఒక జాతికి న్యాయం చేయడం కన్నా ముఖ్యమంత్రి పదవీ కాపాడుకోవడమే ఎక్కువా...? మల్లిఖార్జున్ ఖర్గే,కొప్పుల రాజు ను చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడు. రాష్ట్రంలోని మాల ప్రజాప్రతినిధులకు తలొగ్గి ఉద్యోగాలు దోచి పెట్టే కార్యక్రమానికి పూనుకున్నాడు మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 6న తుక్కుగూడ కళ్ల శ్రీ గార్డెన్ లో జరిగే మాదిగల ధర్మ యుద్ధ సదస్సును మాదిగ మాదిగ ఉపకులాలు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎమ్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్,శంషాబాద్ మండల్ అధ్యక్షులు పాల మహేష్ మాదిగ, సిద్దు,అఖిల్,పవన్, సాయి,ధరణి,వర్ష, రేవతి,శ్రీచరణ్, కళ్యాణ్,సాయి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు సరూర్ నగర్ మండల నూతన కమిటీఎన్నిక..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
నూతన కమిటీ ఎన్నిక సరూర్ నగర్ మండల అధ్యక్షురాలు వి. నాగమణి ప్రధాన కార్యదర్శి బి.కమల అధ్యక్షులు సంధ్య మమత సుమలత సహాయ కార్యదర్శి బి. సుమలత జీనత్ బేగం సమయం గౌరవ అధ్యక్షురాలు బి. విజయలక్ష్మి 19 మంది కౌన్సిల్ తో పాటు కమిటీని ఎన్నుకోవడం జరిగింది.భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు సరూర్ నగర్ మండల సమితి నిర్మాణం కౌన్సిల్ సమావేశం ఈరోజు సోమవారం ఎస్ ఏ దాంగే భవన్లో సమాఖ్య సరూర్ నగర్ మండల అధ్యక్షురాలు కమలమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి హాజరయ్యి మాట్లాడుతూ, రోజురోజుకు మహిళలపై అగత్యాలు పెరిగిపోతున్నాయని ఎన్ని ప్రభుత్వాలు మారినా మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఇప్పటికైనా ప్రభుత్వాలు మహిళల పట్ల జరుగుతున్న




దాడులను నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఒంటరి మహిళలకు పింఛన్లు అందే విధంగా చూడాలని వింత అంతు పెన్షన్లు అప్లై చేసుకున్న వారికి ఇంకా రావడం లేదని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఏదైతే డబల్ బెడ్ రూమ్ కట్టించి ఉన్నాయి ఇండ్లను నిరుపేదలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. డి ఫైమీద మాట్లాడుతూ, రాష్ట్రంలో భారత జాతీయ మహిళా సమాఖ్య సభ్యులు అనేక సమస్యలపై నిరంతరం పోరాడుతూనే



ఉన్నారు.మహిళా హక్కుల కోసం అన్నారు బెల్ట్ షాపులు నగరంలో విపరీతంగా పెరిగిపోయాయని వాటిని నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మందుకు మత్తుకు బానిసలై గంజాయి మాఫియాలు మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్రంలో గంజాయి మాఫియాని పూర్తి అరి కట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సరూర్ నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ సహాయ కార్యదర్శి కందుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కళ్ళలో ఆనందం చూడటానికే..!

## ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచింది..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్లో సంబరాలు..

### విద్యార్థినులకు పెరిగిన మెస్ చార్జీలు అందజేసిన ఎమ్మెల్యే..


### విద్యార్థినిలతో భోజనం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### ఎమ్మెల్యే శంకర్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థినీలు..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
విద్యార్థుల కష్టాలు కళ్ళారా చూశాం..గత ప్రభుత్వం హయాంలో విద్యారంగంలో ఎన్నో వైఫల్యాలతో నాణ్యమైన విద్య. మంచి భోజనం లభించలేదని, మెస్ చార్జీలు సరిపోక అవస్థల పాలయ్యారని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల వసతిగృహంలో విద్యార్థినీలకు పెరిగిన డైట్,కాస్మోటిక్ చార్జీలను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి రాత్రి పూట భోజనం చేశారు.రుచికరమైన వంటకాలు ఆరగించిన విద్యార్థులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు ప్రభుత్వం తరపున ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, 17 సంవత్సరాల



తర్వాత మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. డైట్ చార్జీలు 2017లో ఏడు సంవత్సరాల తర్వాత పెంచితే కాస్మోటిక్ చార్జీల విష యంలో 2008 తర్వాత అంటే 17 సంవత్సరాల తర్వాత పెంచడం జరిగిందని గుర్తుచేశారు.3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950 చార్జీలు ఉండగా ప్రస్తుతం 1330 రూపాయలు అంటే 40 శాతం పెరిగిందని విద్యార్థులకు వివరించారు. 8 నుండి 10వ తరగతి వరకు రూ.1100 ఉన్న చార్జీలు రూ.1540 కి పెంచామని, ఇంటర్ ఆపైన రూ.1500 ఉన్న చార్జీ రూ.2100 లకు పెరిగిందని అన్నారు. కాస్మోటిక్ చార్జీల్లో కూడా 3 నుండి 7వ తరగతి వరకు 175 రూపాయలు పెంచామని అన్నారు. 8 నుండి 10వ తరగతి వరకు 275 రూపాయలు పెంచినట్లు తెలిపారు. బాలికలకే కాకుండా బాలురకు కూడా కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు వివరించారు.3వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులకు 62 రూపాయలు ఉన్న కాస్మోటిక్ చార్జీలు 150 వరకు పెంచామని, 8 నుండి 10వ తరగతి వరకు 62 రూపాయలు ఉన్న చార్జీలను 200 రూపాయలకు పెంచదు.



జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో విద్యను నిర్లక్ష్యం చేసిందని, ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ వరకు నిర్లక్ష్యం చేశారని అన్నాడు.కేజీ టూ పీజీ విద్య మిధ్య అయ్యిందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులు అద్దె కొంపల్లో కాలం గడువుతున్నారని,ఈ పరిస్థితులు గ్రహించి సీఎం రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నారని అన్నారు.బాసర ట్రిపుల్ ఐటీకి 9 సంవత్సరాలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి నిధులు కేటాయించలేదన్నారు. ఒక్క డీఎస్సీ కూడా వేయలేదన్నారు.గత ప్రభుత్వం యూనివర్సిటీల్లో 60 శాతం పోస్టులు ఖాళీగా పెట్టారని,నియామక ప్రక్రియ చేపట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియావరాలు శరవేగంగా జరుగురున్నాయని వివరించారు. యూనివర్సిటీల్లో 60 శాతం పోస్టులు ఖాళీగా పెట్టారని,నియామక ప్రక్రియ చేపట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియామకాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమలో నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్,చెంది తిరుపతిరెడ్డి, ముబారక్,ఖదీర్, బాల్రాజ్ గౌడ్, మాధవులు, పురుషోత్తం రెడ్డి, జాంగారి రవి, లింగారెడ్డి గూడా అశోక్,ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాల ఏర్పాటే లక్ష్యం

### : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు,కాలనీ సభ్యులు,సంఘ సభ్యులు వారి నివాస కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసారు.తమ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం దుండిగల్ గ్రామ డబల్ బెడ్రూం నివాసులు వారి కాలనీలో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల క్రిష్ణ యాదవ్,అమరం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### : ఎమెల్సీ శంభీపూర్ రాజు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు,సంఘ సభ్యులు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## కోరని బాలరాజు ని పరామర్శించిన రాజేంద్రనగర్ సర్కిల్ ఏం.ఆర్.పి.ఎస్. నేతలు..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):
గత కొన్ని నెలలుగా అనారోగ్యాంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలరాజు ని పరామర్శించి రాజేంద్రనగర్ సర్కిల్ ఏం.ఆర్.పి.ఎస్. నేతలు సోమవారం ఆయన నివాసానికి వెళ్లి బాలరాజ్ ఆరోగ్య పరిస్థితిని వారు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. ఏం.ఆర్.పి.ఎస్. జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ,రాష్ట్ర నాయకులు కే.శంకర్ రావు మాదిగ, మంగళరం రత్నం మాదిగ,ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు పోతురాజు యాదయ్య మాదిగ,మద్దూరి రాజు, జిల్లా నాయకులు ఆర్.ఎస్.చిట్టిబాబు మాదిగ,నాన్న రామచందర్ మాదిగ, కే.నారాయణ,విఘ్నేష్ తదితరులు బాలరాజ్ ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయ ప్రధమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న:ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
లింగోజిగూడా డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ నందు ఉన్న శ్రీశ్రీశ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి వారి దేవాలయం నందు నూతనంగా నిర్మించిన యంత్ర ప్రతిష్ట,ధ్వజ ప్రతిష్ట కార్యక్రమం అలాగే శ్రీశ్రీశ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రధమ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్,ప్రకాష్,యాదిరెడ్డి, వెంకట్ రెడ్డి,బీరప్ప,సత్తయ్య, రాములు,భిక్షపతి, జంగయ్య,ఐలయ్య,మల్లేష్,రమేష్, ఏకానందం మరియు సీనియర్ భారస నాయకులు జగన్నాథ్ రెడ్డి మరియు దేవాలయం కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ జిందా షా మాదర్ దర్గా వద్ద హెచ్ఎంటి జిందాషా కమిటీ సమావేశం..

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుకె.యం.ప్రతాప్



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
128 చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి కాలనీలో హజరత్ జిందా షా మాదర్ దర్గా వద్ద నిర్వహించబోయే ఉర్సు ఉత్సవాలకు హెచ్ఎంటి జిందాషా కమిటీ వారు ఏర్పాటుచేసిన సమావేశానికి, వారి యొక్కఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,హజరత్ జిందాషా మాధర్ దర్గా సలహాదారులు కె.యం.ప్రతాప్ విచ్చేసి,కమిటీ వారికి పలు సలహాలు, సూచనలను చేసి, కమిటీ వారికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ, ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో హజరత్ జిందాషా మాదర్ కమిటీ అధ్యక్షులు ఖాదర్,దర్గా ముత్వల్లి ఎస్ కె.బాబుమియా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్,మాజీ వార్డ్ మెంబర్ పాష,ఎండి.నిజాం,ఎండి.షాకీర్,వాజీద్,ముంతాజ్,సయ్యద్ ఫిరోజ్, జావీద్,ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం · తెలుగు దినపత్రిక





## చిత్రాలే అవుట్ కాలనిలో జెనెటిక్ పాత్ ల్యాబ్ ప్రారంభోత్సవం..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఎల్బీనగర్ చిత్రాలే అవుట్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన జెనెటిక్ పాత్ ల్యాబ్ ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తో కలిసి సోమవారం రోజు సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎస్.వి.కృష్ణా ప్రసాద్,కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి, నోముల కృష్ణ గౌడ్, కొండోజు శ్రీనివాస్,దాము మహేందర్ యాదవ్ ల్యాబ్ డైరెక్టర్లు సునీల్ రెడ్డి,రమేష్,అభినయ్, ఇజాజ్ తదితరులు ఉన్నారు.



# మూసీపునరుజ్జీవానికి సిఎం పాదయాత్ర

హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి:
:మూసీ పునరుజ్జీవాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అందులో భాగంగా మూసీ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఈ నెల 8వ తేదీన పాదయాత్ర చేయనున్నారు. వలిగొండ- టు బీబీనగర్ మధ్య ఆరు కిలోమీటర్ల మేర మూసీ వెంట నడవడంతో పాటు అక్కడి కాలుష్యం గురించి ప్రజలకు సిఎం రేవంత్ వివరించనున్నారు. తొలి దఫాలో 21 కిలోమీటర్ల మేర మూసీనదిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతగిరి కొండల్లో పుట్టిన మూసీనది హైదరాబాద్‌లోని మురికి నీరు, ఫ్యాక్టరీల వ్యర్థాలను కలుపుకొని అధ్వాన స్థితిలో
కాలుష్యంతో కూడిన ఆ నీటి కారణంగా పరీవాహక ప్రాంతంలో పంటలు కూడా పండని దుస్థితి ఏర్పడిందని సిఎం అక్కడి ప్రజలకు వివరించనున్నారు. దీనిపై బిఆర్ఎస్, బిజెపి చేస్తున్న రాజకీయ విమర్శలను తిప్పికొట్టేందుకు, ప్రజలకు వాస్తవ పరిస్థితిని, ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విడమర్చి చెప్పేందుకు సిఎం సిద్ధమయ్యారు. మూసీ పునరుద్ధరణ తర్వాత మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకొచ్చి నింపి స్వచ్ఛమైన నీటిని నదిలో పారించాలన్న తలంపుతో సిఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇటీవలే మంత్రులు పొంగులేటి, పొన్నం, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నగర్ మేయర్‌తో పాటు పలువురు



ప్రజాప్రతినిధులతో కూడిన బృందాన్ని సియోల్ పంపారు. అక్కడ సిటీ మధ్యలో ప్రవహించే నదిని ఎలా పునరుద్ధరించారో చూసి అధ్యయనం చేసి వచ్చింది.

**బర్త్ డే రోజు సిఎం పాదయాత్ర**

ఈ నెల 8వ తేదీన సిఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు. అదే రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పాదయాత్ర చేయనున్నారు. కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని సిఎం ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అక్కడ వైటిడిఏ, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ఆలయ అభివృద్ధి పనులపై సిఎం చర్చిస్తారు. హెలికాప్టర్‌లో సిఎం యాదగిరి గుట్టకు చేరుకుంటారు. ఇందుకోసం ఇప్పటికే చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఈ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. హెలిప్యాడ్‌ను కూడా సిద్ధం చేశారు. స్వామివారిని దర్శనం చేసుకున్న 'అనంతరం రోడ్డు మార్గం మీదుగా వలిగొండ మండలం సంగెం గ్రామానికి సిఎం రేవంత్‌రెడ్డి చేరుకొని పాదయాత్ర ప్రారంభిస్తారు. వలిగొండ- టు బీబీనగర్‌ల మధ్య దాదాపు ఆరు కిలోమీటర్ల మేర సిఎం పాదయాత్ర సాగనుంది. భువనగిరి నియోజకవర్గ పరిధిలోని వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రజా చైతన్య యాత్రలో సిఎం పాల్గొంటారు. ఆ తరువాత మిషన్ భగీరథ పథకంలో భాగంగా మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లా కు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్లైన్ ప్రాజెక్ట్ పైలాన్‌ను సిఎం ప్రారంభిస్తారు. అనంతరం పైప్లైన్ పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు.

## ఏపీ టెట్ ఫలితాల విడుదల..

అమరావతి నవంబర్ 4(ప్రజావినికిడి: ఏపీలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్ 2024) ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్ నిర్వహించారు. తాజాగా ఈ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. నిజానికి ఈ నెల 2నే ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా తుది కీ వెల్లడిలో ఆలస్యం కారణంగా నేడు విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ఎక్స్ ద్వారా స్పందించారు. రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్‌లో నిర్వహించిన టెట్ -2024 ఫలితాలను ఈరోజు విడుదల చేసినట్టు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 3,68,661 మంది హాజరుకాగా, అందులో 1,87,256 ( 50.79 శాతం) మంది అర్హత సాధించినట్టు తెలిపారు. ఫలితాలను (https://cse.ap.gov.in) ద్వారా తెలుసుకోవచ్చన్నారు. నిరుద్యోగ టీచర్లకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు. టెట్ లో అర్హత సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## కాళోజీ వర్సిటీలో హోమియో ఎండి

### దరఖాస్తులను ఆహ్వానించిన వర్సిటీ

హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి: కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీలో ఎండీ హోమియో కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. 2024-25 విద్యాసంవత్సరానికి గానూ మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో నవంబర్ 5వ తేదీ ఉదయం 10 గంటల నుంచి నవంబర్ 10 సాయంత్రం 6 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం వెబ్ ఆప్షన్ల నమోదు కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. వెబ్ ఆప్షన్ల నమోదు తర్వాత మెరిట్ లిస్ట్ విడుదల చేయనున్నారు. దరఖాస్తుతో పాటు తదితర వివరాల కోసం వెబ్‌సైట్‌ను లాగిన్ అవొచ్చని తెలిపారు.

## టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి:
ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ విడుదలైంది. అన్నట్టుగానే ప్రభుత్వం ఏడాదిలోనే రెండో సారి టెట్ నోటిఫికేషన్ ఇవ్వటం విశేషం. గత మే నెలలో తొలిసారి టెట్ పరీక్షలు జరుగగాగా, తాజాగా మరోమారు నోటిఫికేషన్ విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో టెట్ నిర్వహించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. 2025 జనవరి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ పరీక్షను నిర్వహించనున్నారు.టెట్ రాసేందుకు అర్హులైన అభ్యర్థులు మంగళవారం(నవంబర్ 5) నుంచి 20వ తేదీ లోపు టెట్ రాసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఇవి నరసింహారెడ్డి వెల్లడించారు. పాఠశాల విద్యా అధికారిక వెబ్ సైట్ http://schooledu.telanganga.gov.inలో మరింత సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు. ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల సందర్భంగా ప్రభుత్వం ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపిన విషయం తెలిసిందే. ఇప్పటికే మే నెలలో ఒకసారి టెట్ నిర్వహించగా, తాజాగా మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఆరు సార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా జనవరిలో జరిగేది ఏడోసారి కానుంది.టెట్ రాసేందుకు అర్హత : టెట్ పేపర్-1కు డి.ఇడి, పేపర్ -2కు బి.ఇడి పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్షకు హాజరుకానున్నారు. టెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు తొమ్మిది సార్లు పరీక్షలు నిర్వహించగా జనవరిలో పదోసారి జరగనుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత మే పరీక్షతో కలుపుకొని ఆరుసార్లు పరీక్షలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్‌ను నిర్వహిస్తుండటం విశేషం.

# హింసించే పులకేశిలా రేవంత్ ప్రభుత్వం

### ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పండి

### రాహుల్ రాకతో కెటిఆర్ బహిరంగం లేఖ



హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి:
సీఎం రేవంత్ హింసించే రాజు పులకేశిలా తయారైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. ఇచ్చిన ఒక్క హామీని సైతం నిలబెట్టకోకుండా ప్రజలను మోసం చేశారని.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను హింసించే పులకేసి మాదిరిగా హింసిస్తుంటే.. ఏం తెలియనట్లుగా నటిస్తూ ఢిల్లీలో గప్‌చుప్ అయిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో ఆయనకు కేటీఆర్ సోమవారం బహిరంగ లేఖ రాశారు. అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చి, సబ్బండ వర్గాలకు చేసిన మోసం, అభివృద్ధి తెలంగాణను అవినీతి తెలంగాణగా మార్చినందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున యావత్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీని కేటీఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లలో ఘనంగా అభివృద్ధి చెందిన తెలంగాణకు విచ్చేస్తున్న రాహుల్ గాంధీకి.. పచ్చగా ఉన్న తెలంగాణ మీ ఏడాది పాలనలోనే ఏ విధంగా వందేళ్ల విధ్వంసానికి గురైందో మీ రాక సందర్భంగా ఒక్కసారి మీకు గుర్తు చేయదలచుకున్నా నన్నారు. ఎన్నికలకు ముందు తెలంగాణలో ఏ పిల్లాడికి కూడా కష్టమొచ్చిన సరే ఇలా పిలుస్తే అలా వస్తానని చెప్పి.. తీరా గద్దెనెక్కిన తర్వాత మా ప్రజల గొంతును తడిగుడ్డతో కోశారని ధ్వజమెత్తారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు ఇలా ఒక్కరంటే సమాజంలో అన్ని వర్గాలను నయవంచనకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో వచ్చిన మరుసటి రోజు నుంచే మీ నయవంచన స్వరూపం ఎలా ఉంటుందో ప్రజలకు రుచి చూపించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అంటూ ఊదరగొట్టి మూడు వందల రోజులు దాటినా సరే వాటిని అమలు చేయటం చేతకాక చేతులెత్తేశారని ఆరోపించారు. కాంగ్రెస్ కబంధ హస్తల్లో చిక్కుకొని తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు విలవిలలాడుతోందని.. అభయహస్తమని నమ్మబలికి భస్మాసుర హస్తంతో తెలంగాణ ప్రజలను నిండా ముంచారని.. అన్నారు. ఆరు గ్యారంటీలు, అభయ హస్తం అంటూ ఇక్కడి ప్రజలను మోసం చేసేందుకు ముందుగా ఢిల్లీ నుంచి వచ్చి నాంది పలకింది రాహుల్ గాంధీయేనని.. యథా రాజా తథా ప్రజా.. అన్న తరహాలోనే మీ బాటలోనే తెలంగాణ నాయకులు నడుస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలు బాధ్యత నాది అని చెప్పారని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటువైపు తొంగి కూడా చూడలేదని విమర్శించారు. మూడు వందల రోజులైనా ఒక పరిమిత ఉచిత బస్ మినహా ఒక్క గ్యారంటీని అమలు చేయలేని అసమర్థత అని.. రైతులకు రుణమాఫీ అని చెప్పి సగం మందికి కూడా రుణాలు మాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
మూసీ, హైడ్రా పేరుతో పేద, మధ్య తరగతి ప్రజల పొట్ట కొడుతున్నాడు. హైడ్రా, మూసీ పేరు చెబితినే ప్రజలు హడలిపోయే పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు గూడు కట్టిస్తామంటూ నమ్మబలికి వాళ్ల గూడును చెదరగొట్టిన గొప్ప పాలన మీ ప్రభుత్వానిది. అశోక్‌నగర్‌లో నిరుద్యోగుల దగ్గరకు వెళ్లేందుకు రాహుల్ గాంధీకి దమ్ముందా ? సవాల్ విసిరారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులు, రక్షణ కల్పిస్తున్న పోలీసులు, మూసీ, హైడ్రా బాధితులను, ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు.. అసలు తెలంగాణ ప్రజల ముందుకు వచ్చేందుకు రాహుల్ గాంధీకి దమ్ముందా? అని ప్రశ్నించారు.

## మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా 15 నుంచి సదస్సులు

### వామపక్ష నేతల వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 4(ప్రజావినికిడి:
హైదరాబాద్: మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 15వ తేదీ నుంచి నెల రోజుల పాటు సదస్సులు నిర్వహిస్తూ ప్రత్యేక ప్రచారాన్ని చేపడుతున్నట్లు వామపక్ష పార్టీలు తెలిపాయి. సోమవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో వామపక్ష పార్టీల నేతలు సమావేశమై తమ కార్యాచరణ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో భాజపా, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్‌లు మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. మత సామరస్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో నెల రోజులు రాష్ట్రంలో ప్రజాసంఘాల నేతలు, అభ్యుదయవాదులతో సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు జె.వి.చలపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య, నరసింహారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాలమల్లేశ్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేతలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులపై ప్రభుత్వానిది కక్షపూరిత వైఖరి

### మాజీ సర్పంచులతో కలిసి బైఠాయించిన హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మధుసూదనాచారి తదితరులు

హైదరాబాద్, ప్రజావినికిడి:
మాజీ సర్పంచులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వారు కోరితే చర్చలు జరపకుండా అమానుషంగా ప్రవర్తిస్తూ వారిని తీవ్రవాదుల్లా అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు. చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా సోమవారం




హైదరాబాద్‌కు వచ్చిన మాజీ సర్పంచులను బంజారాహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి ఈస్ట్‌జోన్ పరిధిలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ సంజయ్ తదితరులు అక్కడికి చేరుకొని వారిని అడ్డుకున్నారు. అనంతరం ఠాణా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉత్తమ గ్రామాలు దేశంలో తెలంగాణలోనే ఎక్కువగా ఉన్నాయని, ఇది నాటి సర్పంచుల చలవేనని తెలిపారు. వారికి 10 నెలలుగా బిల్లులు చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసమని, మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు మాత్రం వెంటనే బిల్లులు చెల్లిస్తున్నారని ఆరోపించారు. మాజీ సర్పంచుల్లో ఎంతోమంది దళితులు, బీసీలు ఉన్నారని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ విషయం ఆలోచించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు జరిపి బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. "మాజీ సర్పంచుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నా. రాష్ట్రంలో నిత్యం అరెస్టుల పర్వం కొనసాగుతోంది. మాజీ సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడేదాకా ప్రభుత్వం స్పందించదా? శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన వారిని ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు? పల్లెప్రగతి పేరిట మేం చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచి, నిధులు విడుదల చేయకుండా ఆపుతున్నారు" అని కేటీఆర్ విమర్శించారు. పెండింగ్‌లో బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని మరో ప్రకటనలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. వారు ప్రజల కోసం చేసిన పనులకు డబ్బులు ఇవ్వమంటే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కోపమెందుకని ప్రశ్నించారు.

# ఆ పార్టీలకు వెళితేనే బాలీవుడ్‌లో ఛాన్సులు వస్తాయ్ : రెజీనా




సినిమాల్లోకి వచ్చి దాదాపు 20 యేండ్లు కావొస్తుండగా బాలీవుడ్ ఎంట్రీ ఎందుకు ఆలస్యమైందని ఎదురైన ఓ ప్రశ్నకు రెజీనా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ డియాలోబాగా వైరల్ అవుతున్నాయి. 2019లో ఏక్ లడ్కీ కో దేఖాతో ఐసా లగా' మూవీతో హిందీ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది రెజీనా. ఆ సమయంలో తనకు ఎదురైన ఘటనల గురించి ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. నార్త్ సినిమా పరిశ్రమకు, సౌత్ ఇండస్ట్రీకి మధ్య తేడాలను చెప్పుకొచ్చింది. సౌత్ నుంచి నార్త్‌కు వెళ్లి లాంగ్వేజ్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కారణంగా చాలామందికి సినిమా అవకాశాలు కోల్పోయారు. కానీ, బాలీవుడ్ నుంచి ఇక్కడకు వచ్చిన వాళ్లు ఎప్పుడూ ఆ ఇబ్బంది పడరు, ఇబ్బంది పెట్టరని పేర్కొంది. హిందీ సినిమాల్లో నటించాలని మనం నిర్ణయించుకున్నప్పుడు ముంబయిలోనే ఉండాలని, మీటింగ్స్ హాజరు కావాలని చెప్పారని.. ఈ విషయం తనకు నచ్చకపోయినా బాలీవుడ్‌లో అదే ముఖ్యమని అర్థమైందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆ మీటింగ్స్ ఏంటి, అవెలాంటి మీటింగ్స్, ఎవరెవరు వస్తారు, ఇంతకు ముందు ఎంతమంది వీటిల్లో పాల్గొన్నారనే చర్చ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో నడుస్తున్నది. ప్రస్తుతం రెజీనా వ్యాఖ్యలు నెట్టింట బాగా వైరల్‌గా మారాయి. ఇదిలాఉండగా ప్రస్తుతం రెజీనా హిందీ, తెలుగులో రూపొందుతున్న జాట్ సినిమాతో పాటు తమిళంలో అజిత్ విదాముయార్చి'తో పాటు 'ఫ్లాష్‌బ్యాక్' అనే సినిమాల్లో నటిస్తుండగా 'సెక్షన్ 108' అనే ఓ హిందీ చిత్రం కూడా చేస్తోంది.



## అదిరిన పుష్ప.2 ప్రమోషనల్ ప్లాన్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి వస్తోన్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ప్రమోషనల్ ప్లాన్ గట్టిగానే చేశారన్న వార్త అభిమానుల్లో జోష్ నింపుతోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం ఫస్ట్ ఈవెంట్‌ను బీహార్‌లోని పాట్నాలో నవంబర్ చివరలో ప్లాన్ చేశారట. ఆ తర్వాత హుబ్లీ, కోచి, చెన్నైలలో పలు మేజర్ ఈవెంట్స్‌ను ప్లాన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను ముంబైలో ఇదివరకెన్నడూ కనివినీ ఎరుగని రీతిలో భారీ జన సందోహం మధ్య నిర్వహించేందుకు రెడీ అవుతున్నారని ఫిలిం నగర్ సర్కిల్ సమాచారం. ప్రమోషన్స్ చివరి ఘట్టంలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌తోపాటు పలు ప్రమోషనల్ ఈవెంట్స్ ప్లాన్ చేసినట్టు టాక్. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## తెలుగు జాతిని అవమానించిన తమిళ నటి

తమిళనాడు రాజకీయాల్లో ద్రావిడ సిద్ధాంతాల ప్రభావం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ సిద్ధాంతం ప్రకారం బ్రాహ్మణులూ.. తమిళులు కాదని వాదన. అయితే ఈ వాదనలను విమర్శిస్తూ నటి కస్తూరి.. "రాజుల కాలంలో అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన వారే తెలుగు వారు. 300 ఏళ్ల క్రితం ఒక రాజు వద్ద అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు వారు ఇప్పుడు తమది తెలుగు జాతి అంటుంటే, మరి ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదని చెప్పేందుకు మీరెవరంటూ" మాట్లాడారు. దీంతో ఈ వ్యాఖ్యలు చిచ్చురేపుతున్నాయి. అలాగే "ఆస్తులను లూటీ చేయవద్దని, ఇతరుల భార్యలపై మోజుపడొద్దని, ఒకరికంటే ఎక్కువ మంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెబుతుండటంతోనే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోందని" కస్తూరి ఆరోపించారు. ఇక లేడీ సూపర్‌స్టార్ నయనతార, విఘ్నేశ్ శివన్ తల్లిదండ్రులైన అయినప్పుడు. ఈ దంపతులు సరోగసి పద్ధతిలో తల్లిదండ్రులైనట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. ఆ తరుణంలో నటి కస్తూరి చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. "భారతదేశంలో సరోగసి బ్యాన్ అయింది. జనవరి 2022 నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చింది. మెడికల్ రీజన్స్, క్లిష్ట పరిస్థితుల్లో తప్ప దీనిని ఎంకరేజ్ చేయకూడదు. భవిష్యత్తులో దీని గురించి ఎక్కువగా వినబోతున్నాం" అంటూ ఆమె ఓ ట్వీట్ చేసింది. దీనిని చూసిన నయనతార అభిమానులు కస్తూరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మీ పని మీరు చూసుకోండి' అని నెట్టింట ఏకిపారేస్తున్నారు. దీనిపై కూడా కస్తూరి స్పందించారు. "అర్హతగల న్యాయవాదిగా ఈ చట్టంపై మాట్లాడే హక్కు నాకుంది. నేను ఎవరినీ ఉద్దేశించి ఇలా మాట్లాడలేదు" అని ట్వీట్‌లో పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి అంటే మీకు ఇష్టం లేదట కదా. ఓ సందర్భంలో మా కుటుంబ సభ్యులు చెప్పారు. ఇష్టం లేనప్పుడు 'గాడ్‌ఫాదర్' చిత్రంలో ఎందుకు యాక్ట్ చేశారు. ఆయనంటే ఇష్టం ఉంటే 'గాడ్ ఫాదర్' సక్సెస్ మీట్ ఫొటోలు షేర్ చేయండి' అంటూ ట్వీట్ ఓ నెటిజన్ చేసిన ట్వీట్‌కు ఆమె కౌంటర్ ఇచ్చారు. "మీరేం మాట్లాడుతున్నారు? ఈ పిచ్చిమాటలు ఎందుకు? చిరంజీవి అంటే ఇష్టపడని వారుండరు. అలాంటిది నా విషయంలో మీ తల్లిదండ్రులు అలా చెప్పడానికి కారణం ఏమిటో నాకు అర్థం కావడం లేదు" అని పేర్కొన్నారు.




## త్వరలో ప్రేక్షకుల ముందుకు 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'

'కార్తికేయ 2' చిత్రంతో నేషనల్ రేంజ్ పాపులారిటీని సొంతం చేసుకున్న హీరో నిఖిల్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'తో అతి త్వరలో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. 'స్వామి రారా, కేశవ' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత సుధీర్ వర్మ, నిఖిల్ కాంబోలో వస్తోన్న చిత్రం కావడంతో ఈ సినిమాపై భారీగా ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఈ చిత్రంలో కన్నడ క్రేజీ హీరోయిన్ అయిన రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటించారు. మరో బ్యూటీ డాల్ దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలో నటించగా.. హర్ష చెముడు ఓ ముఖ్య పాత్రను పోషించారు. తాజాగా ఈ మూవీ గురించి హీరో నిఖిల్ మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో నిఖిల్ మాట్లాడుతూ.. "ఈ సినిమా ప్రీమియర్ కి మంచి స్పందన వచ్చింది. 'స్వామిరారా'లో మిస్ అయినా ప్రేమకథను ఈ సినిమాలో చూపించాం. సినిమాలో ప్రతి పదినిమిషాలకు ఒక ట్విస్ట్ ఉంటుంది. సినిమా క్లైమాక్స్ ని ఎవరు ఊహించలేరు. మూవీ స్క్రీన్ ప్లే ప్రేక్షకులని కట్టి పడేస్తుంది. ఈ సినిమాని నేను ఎప్పుడు తీశానని చాలా మందికి సందేహం ఉంది. 'కార్తికేయ' సినిమా తర్వాత దీని తెరకెక్కించాలనుకున్నాం. 'స్పై' సినిమా కంటే ముందే రావాల్సిన సినిమా ఇది. ప్రస్తుతం చేస్తోన్న ఒక సినిమా మధ్యలో షెడ్యూల్ బ్రేక్ రావడంతో దీన్ని కంప్లీట్ చేశామంటూ" చెప్పుకొచ్చారు. నిఖిల్ నటిస్తోన్నప్రస్తుతం 'స్వయంభూ' సినిమాలో నటిస్తున్నాడు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం కోసం వియత్నాంలో కఠోర శిక్షణ తీసుకున్నారు నిఖిల్. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌కు చెందిన భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ ఎపిక్ ఒడిస్సీలో లెజెండరీ యోధుని పాత్రను పోషించడానికి ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నారు నిఖిల్. నమ్మశక్యం కాని యుద్ధ సన్నివేశాలతో కూడిన ఈ చిత్రంలో నిఖిల్ కొన్ని అద్భుతమైన స్టంట్స్ చేయనున్నారు.

## అక్కినేని కుటుంబంలో జోరుగా పెళ్లి పనులు



అక్కినేని కుటుంబంలో పెళ్లి బాజాలు మోగే సమయం ఆసన్నమైంది. ఇటీవల అక్కినేని నాగచైతన్య, హీరోయిన్ శోభిత ధూళిపాళల నిశ్చితార్థం గ్రాండ్‌గా జరిగిన విషయం తెలిసిందే. శోభిత ఇంట్లో గోధుమరాయి పసుపు దంచడంతో పెళ్లి పనులు ప్రారంభమయ్యాయి. పెళ్లి డేట్ కూడా ఫిక్స్ కావడంతో ఇరు కుటుంబాలలో పెళ్లి పనులు జోరుగా సాగుతున్నాయి. మరోవైపు ఈ పెళ్లిని రాజస్థాన్‌లో నిర్వహిస్తారని భావించిన వేదిక ఛేంజ్ అయ్యింది. హైదరాబాద్‌లోనే వీరిరువురి పెళ్లి జరగనుంది. వేదికను ముస్తాబు చేసే పనులు కూడా స్టార్ట్ అయ్యింది. ఇంతకీ ఆ వేదిక ఎక్కడంటే.. నాగచైతన్య–శోభితాల పెళ్లి డిసెంబర్ 4న గ్రాండ్‌గా జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని అఫీషియల్‌గా చెప్పకపోయినా దాదాపు ఇదే తేదీన ఖరారు అయినట్లు పక్కా సమాచారం. ఈ ఇద్దరి పెళ్లిని మొదట్లో రాజస్థాన్‌లో ఘనంగా నిర్వహిద్దామనుకున్న ఇప్పుడు వెన్యూని హైదరాబాద్‌కి షిఫ్ట్ చేసినట్లు తెలుస్తోంది. అక్కినేని ఫ్యామిలీ ఓన్ స్టూడియో అన్నపూర్ణలోనే ఈ వివాహం జరగనుంది. ఈ వేదికను సిద్ధం చేసేందుకు ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ వర్క్ చేస్తున్నారట. ఇప్పటికే పెళ్లి ఇన్విటేషన్ పనులు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. అప్పట్లో విదేశాల్లో ఓ రెస్టారెంట్‌లో వెయిటర్‌కు నాగచైతన్య ఇచ్చిన ఫొటోలో శోభితా ధూళిపాళ కనిపించడంతో వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారన్న విషయం బయటపడింది. దానిపై ఎక్కడా ఇద్దరూ స్పందించలేదు. ఆ ఫొటో బయటకు వచ్చిన తర్వాత వారిద్దరిపై రకరకాలుగా వార్తలు వైరల్ అయ్యాయి. ఇలా వార్తలు నడుస్తున్న క్రమంలోనే వీరిద్దరూ ఫ్యామిలీ మెంబర్స్‌కి విషయం చెప్పి.. వారి ప్రేమను నిశ్చితార్థం వరకు తీసుకెళ్లారు. వారిద్దరికీ నిశ్చితార్థం జరిగిన విషయాన్ని స్వయంగా కింగ్ నాగార్జునే సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. ఆగస్ట్ 8న చైతూ–శోభితల నిశ్చితార్థం కుటుంబ సభ్యుల, సన్నిహితుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613